తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కెసిఆర్ చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం





## మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసిండు

## కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

## - ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

స్వర్ణ సాగరం,డోర్నకల్ ఏప్రిల్ 10

కెసిఆర్ చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం సిరోలు,డోర్నకల్ మండలంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేండ్లు బూటకపు వాగ్దానాలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఐదు టీవీ ఛానల్ మూడు పేపర్లు పెట్టుకొని ప్రజ లను మభ్య పెట్టారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందిస్తుందని అన్నారు .అవినీతి రహిత పాలన సాగుతుందని తెలిపారు.సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని డబ్బులు అడిగితే తోలు తీయండని అన్నారు. అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్కరికి ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. వెన్నారం గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉయ్యాలవాడ గ్రామంలో సీసీ రోడ్లు,డోర్నకల్లో పట్టణ దావకానాలు ప్రారంభించారు. అలాగే 36 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు కోటి 26 లక్షల 09,699 రూపాయలు వడ్డీ లేని రుణాలను అందజేశారు. డోర్నకల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ సేవా సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య ఎమ్మెల్యే రామచం ద్రనాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మా ర్వో కృష్ణవేణి, ఎంపీడోఓ శ్రీనివాస్, ఎపీయం శంకర్,జిల్లా ఉపాధ్యాక్షులు డా,బత్తుల శ్రీనివాస్ యాదవ్, మండలాధ్యక్షులు జగదీష్,పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్, కోఆర్డినేటర్ కాలం రవిందర్,పట్టణ ఉపాధ్యాయులు హరి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాసం శేఖర్,శెట్టి వెంకన్న,తాళ్లూరి రామయ్య, హనుమ,మాధ శ్రీను,కోటి లింగం, తాల్లపల్లి రాము,రెడ్డబోయిన శంకర్,మామిడి నాగరాజు, రవి,శ్రీ నివాస్,బొలిగొండ అంజయ్య,కొరివి వీరు,సైదులు, మందుల ఉపేందర్,కొత్తపల్లి నాగరాజు,పల్లె అంజయ్య,పల్లె ఉప్పల య్య,నాగలక్ష్మి, సుభద్ర,చంద్రకళ,స్వర్ణలత,లాలు నాయక్, రమేష్ నాయక్, తదితరుల పాల్గొన్నారు.

# జై భారత్ హాస్పిటల్ కు డిజిటల్ ఎక్సరే బహూకరణ



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10

నగరంలోని జయభారత్ హాస్పిటల కు శ్రీ రాఘవ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పొన్నలూరి సీతారామరెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు కీర్తిశేషులు పొన్నలూరు వీర రాఘవరెడ్డి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పొన్నలూరు సీతారామిరెడ్డి రూ 7 లక్షలు విలువచేసే డిజిటల్ ఎక్సరే మిషన్నుగురువారం బహూకరించారు. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా డిజిటల్ ఎక్సరేను దాత ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా ఈ హాస్పిటల్ కు అన్ని విధాల మా ట్రస్ట్ సహాయ సహకారాలు అందించామని తెలిపారు.

### అంబులెన్స్ కు ఏడు లక్షల విరాళం.

శ్రీ భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అంబులెన్స్ కొరకు 700000 చెక్కును ట్రస్ట్ చైర్మన్ శ్రీ పొన్నలూరు సీతారాం రెడ్డి కి అందజేశారు, ఈ కార్యక్రమంలో జైన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి జెపి జైన్ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. జేపీ జైన్ మాట్లాడుతూ తమట్రస్ట్ ద్వారా గతంలో 20 యూనిట్ల తో డయాలసిస్ విభాగాన్ని ,అదే విధంగా ఐసియు ఆధునీకరణను చేపట్టినట్లు తెలిపారు భవిష్యత్తులో కూడా మా ట్రస్ట్ నుంచి ఈ హాస్పిటల్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహపురి వైద్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి హరికుమార్ రెడ్డి . వైస్ చైర్మన్ బాల సుబ్బారావు ట్రెజరర్ గుర్రం సుధాకర్ , జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పాల్గొన్నారు.

# ఈదగాలిలో జనసేన నేత బొబ్బేపల్లి పర్యటన



## గిరిజన సమస్యలు పరిష్కరిస్తామన్న సురేష్ నాయుడు

వెంకటాచలం స్వర్ణసాగరం ఏప్రిల్ 10

మండలంలోని ఈదగాలిశ్రీకాంత్ గిరిజన కాలనీలో గురువారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో పెచ్చులూడిన ప్రాథమిక పాఠశాల భవనం అదేవిధంగా అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉండడంతో నూతన భవన నిర్మాణం ఇతర సమస్యలు తన దృష్టికి తెచ్చినట్లు సురేష్ నాయుడు తెలిపారు.ఈ విషయాలను సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని తెలిపారు. కూటమిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు తమ పార్టీ కట్టుబడి పనిచేస్తుందన్నారు. నియోజకవర్గంలో 117 పంచాయతీల్లో గిరిజన కాలనీలో తిరిగి అక్కడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మహిళా అక్షరాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పినిశెట్టి మహేష్ మండల కార్యదర్శి సంధూరి శ్రీహరి మణి స్థానిక గిరిజన నేతలు పాల్గొన్నారు

# కాణిపాకం పరిశుభ్రత పై పరిసర ప్రాంతాల్లో తనిఖీ చేసిన ఈవో



కాణిపాకం, ఏప్రిల్ 10 స్వర్ణసాగరం

కాణిపాకం ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతపై పలుచోట్ల తనిఖీ చేసిన ఆలయ ఈవో. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ , గురువారం దేవస్థానం పరిసర ప్రాంతాల్లోని పలుచోట్ల మరుగుదొడ్లు మరియు కళ్యాణకట్ట బస్టాండ్ ప్రాంతాల్లో పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించడం జరిగింది, ఎప్పటికప్పుడు మరుగుదొడ్ల పరిశుభ్రతం నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు సూచించారు, కళ్యాణ కట్ట నందు చురకలు భక్తులకు గుండ్లు కొట్టేటప్పుడు పరిశు భ్రత పాటించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఇంజనీరింగ్ ఏ.ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినాని శివనాథ్ చిన్ని



కాణిపాకం, ఏప్రిల్ 10 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , స్వామి వారి దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# 2వ రోజు చేరిన పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 10

రేణిగుంట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,18000 రూ. జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2వ రోజు ధర్నా ని కొనసాగించారు. గత ప్రభుత్వంలో 11000 వేలు ఉన్న జీతాన్ని మాజీ ఎమ్మెల్యే చొరవతో 13000 వేల రూపాయలు పెంచారని పారిశుద్ధ్య, కార్మికులు వాపోతున్నారు. జీవో ఉన్నా కూడా కూటమి ప్రభుత్వం మాకు అన్యాయం చేసిందనీ అన్నారు. మేజర్ పంచాయతీ అయినటువంటి రేణిగుంట ఆదాయంలో ప్రథమ స్థానంలో ఉండగా, కార్మికులకు జీతాలు ఇవ్వడంలో అన్యాయం జరుగుతుందని కార్మికుడు రమణ వాపోయారు.

# గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ సీతారాములు



స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-10

మండలంలోని అరగొండలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు గురువారం శ్రీ సీతా సమేత కోదండరాముల స్వామి గరుడవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అలరించారు. ఆలయంలో ఈనెల 6 వ తేదీ నుండి శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం రాత్రి స్వామివారికి గరుడవాహన సేవను అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరగొండ, పైమాగం కు చెందిన యాదవ వంశస్థులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈమెరకు ఆలయంలో ఉదయం అర్చక స్వాములు తిరుమంజనం స్వామివారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అలంకరించి, ప్రత్యేక పూజలు చేసి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం రాత్రి అర్చకులు చేత ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ సీతా సమేత కోదండ రాముల స్వాముల వారి ని అలంకరించి గరుడవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల నడుమ గ్రామ పురవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి, ఉత్సవ ఉభయ దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్రాసు బాబును కోల్పోవడం పార్టీకి తీరని లోటు



గుడిపాల స్వర్ణసాగరం ఏప్రిల్ 10

గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ అలియాస్ మద్రాస్ బాబు 18వ వర్ధంతిని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు సందర్భంగా మద్రాసు బాబు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ మద్రాసు బాబు టిడిపి పార్టీకి ఎనలేని సేవ చేశారని అప్పటిలోనే పార్టీ పక్షాన నిలిచి బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం సాగిస్తూ అటు పార్టీ నాయకుల్లో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తి మద్రాసు బాబు అని కొనియాడారు అనంతరం అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు మాజీ ఎంపీటీసీ తుమ్మల సాంబశివ నాయుడు ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ కార్యాలయ కార్యదర్శి కిట్టు నాయకులు నాగరాజు యాదవ్ గోవింద గౌడ్ జయదేవ నాయుడు గురు స్వామి అర్జున్ గౌడ్ గోపి బాలసుబ్రమణ్యం రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతోశ్రీ చౌడేశ్వరి అమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10

మండలం లోని కోడూరు గ్రామంలో గత సంవత్సరం శ్రీ చౌడేశ్వరి అమ్మ ఆలయ విగ్రహ ఆవిష్కరణ జరిపారు.సంవత్సరం పూర్తి కావడంతో గురువారం ప్రథమవార్షికోత్సవం భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాంగ కుటుంబీకులు ఈ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచే ఆచారం ఉంది. ఈ కోవలో ఆ కుటుంబీకులు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి అమ్మవారి కి పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక అర్చకులు బండారం మణికంఠ శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు భోజన వితరణ గావించారుఈ కార్యక్రమంలోపముజులనాగేశ్వరరావు, పము జులసత్యనారాయణ,మధిర వెంకటసుబ్బయ్యపముజుల శ్రీనివాసులు కొండా మాధవయ్య ఎర్ర మల్లికార్జున వార్త రమణయ్య వార్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

